# డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం-శ్రీకాకుళం

(Accredited with NAAC 'B' Grade, UGC-12(B), 2(F) Recognised and ISO 9001:2015 Certified)

## Special Bulletin on Mahatma Gandhi

(Bi-Lingual In - House Journal)

ESTD.2008





ETCHERLA - SRIKAKULAM, (A.P.) INDIA-532410 **OCTOBER- 2024** Tel.No.08942-240900, www.brau.edu.in


# GANDHI: A SYMBOL FOR NON-VIOLENCE



**What is Non-violence according to Gandhi..?**

Non-violence is a translation of the Sanskrit word-AHIMSA. Himsa means causing harm. Ahimsa means not causing harm in terms of either in thought, word and deed. Therefore Ahimsa/Non-violence means, negatively obtaining from violence, from causing harm to any living being, from his destruction and his killing.

**Non-violence positively means..**

'To love every living being the way you love yourself' Yes! It is very much similar to Bhagavat Gita's Samatva Yoga, and what Jesus Christ teaching: Love thy neighbor and further said love thy enemy. This is the essence of Christianity. And also, it is similar to what Confucius the first teacher of China said about 'Jen'-the 'Humaneness' which does mean 'Do not do to others what you do not want to yourself'. This is perhaps the golden rule of Chinese Philosophy and culture.


**The two great human values of Gandhi**

TRUTH and NON-VIOLENCE. Truth is God and Truth the end. Non-violence or Love is the means to discover truth. Non-violence and Love are synonym to Gandhi to reach Truth/God. Gandhi believed that the end [Truth] and means Non- violence are interchangeable. Truth and Non- violence and Truth and Love are two faces of the same coin. On one face you read Truth and on other you read Non-violence. The value of the coin is one, no matter which face you read.

**Non-violence means Larger Love**

Gandhi reiterated: Non-violence and Truth are my two lungs, without which I can't survive.' He understands Truth, Non-violece, and Love are the three pillars of Satyagraha. He explained that: Truth [Satya] implies love and Agraha [firmness] engenders therefore serves as a synonym for force...i.e to say the force which is born of truth and love or non- violence is the greatest force at the disposal of mankind.Gandhi described it as the mightier than the mightiest weapon of destruction. Because Non-violence aptly means LARGER LOVE.

(Continue on 4th page)




# Banyan Tree Planted By Mahatma Gandhi In 1942 Still Thrives :

We all know planting trees is very important for our surroundings and future generations. People like Mahatma Gandhi and Jawaharlal Nehru, who went to different extent to fight against the British, planted saplings in those areas during the independence movement. Around that time, Gandhiji visited Srikakulam in Andhra Pradesh and planted a banyan sapling at the railway station as part of the 1942 Quit India Movement campaign. That banyan sapling has now grown into a big tree. Let's learn about the special features of that banyan tree.

According to local sources, as part of the Quit India movement campaign against the British rulers, Gandhiji travelled across the country by train, made people aware and got down at Dusi Railway Station in the Srikakulam district. There, he planted a banyan sapling. Now that banyan plant has grown into a huge tree, spreading over one acre. This tree gives shade to many passers-by. As per experts, this is proof that the ambitions of intellectuals will be useful for future generations.

Srikakulam district is one of the places that played a vital role in the independence movement. This place has a special identity. History says that Gandhi visited the district in 1942. During the Quit India Movement, Gandhiji visited a town in Srikakulam district and held a huge meeting at the railway station. Even today, locals




say that not only people from that area but also people from other districts attended the meeting in large numbers.

Locals also shared that the tree planted by Gandhi on that day is now big and is the symbol of pride for their village. Local people also salute this tree. People want the authorities to take steps to ensure that this important banyan tree is recognised at that level. The board should be set up in such a way as to show the importance of this great tree planted by Gandhi.

The local people have requested the authorities recognise the responsibility of taking care of this banyan tree, which is a mark to the important events of the independence movement for future generations.

Recently waltair railway division higher officials visited to the Dusi railway station, near Srikakulam road and recognized as a memorial station.




మహాత్మ గాంధీ శ్రీకాకుళం వచ్చినప్పటి దృశ్యం

ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమం, విదేశీ వస్త్ర బహిష్కరణ, శాసనోల్లంఘన, క్విట్ ఇండియా ఉద్యమం.... పోరాటమేదైనా సిక్కోలు ప్రాంతం ముందుండి నడిచింది. గాంధీజీ పిలుపు మేరకు ఎందరో సిక్కోలు యోధులు త్యాగధనులు స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొన్నారు. తెల్లోడి పాలనను తరిమి కొట్టాలన్నదే ఏకైక లక్ష్యంతో ఉద్యమ కెరటంగా ఎగసిపడుతున్న సిక్కోలు నేలలో గాంధీ మూడుసార్లు పర్యటించారు. ఆ మహాత్ముడి అడుగులు తొలి సారిగా 1921లో ప్రస్తుత సిక్కోలు గడ్డపై పడ్డాయి. ఆ కాలం నాటికి ఒడిస్సా రాష్ట్రం ఏర్పడలేదు. బ్రిటీష్ పాలనలో భాగంగా గంజాం జిల్లా ఆంధ్ర ప్రాంతంలో కలసివుంది. స్వాతంత్రోద్యమంలో భాగంగా గాంధీజీ నాటి గంజాం జిల్లాలో (సిక్కోలు ప్రాంతంతో కలిపి) పర్యటించారు. తన పాద స్పర్శతో సిక్కోలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించారు. నాయకుల్లో ఉత్తేజం నింపారు. పలు ఉద్యమ ఘట్టాల్లో జిల్లా ప్రజలను భాగస్వాములను చేసి చైతన్యం పరిచారు.



# గాంధీ వెంట నడిచిన సిక్కోలు

బెజవాడలో జరగనున్న అఖిల భారత కాంగ్రేస్ సభలకు మహాత్మ గాంధీ కలకత్తా నుంచి వస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని పట్టణాలలో ప్రసగించారు. గాంధీజీ 1921 మార్చి 28వ తేది ఉదయం కలకత్తా మెయిల్‌లో వస్తూ అప్పటి గంజాం జిల్లా లోని ముఖ్యపట్టణమైన బరంపురం రైల్వే స్టేషన్‌లో దిగారు. బరంపురం మున్సిపల్ కౌన్సిల్‌వారు స్థానికంగా తయారైన పట్టు చేతి రుమాలు మీద ముద్రించిన సన్మాన పత్రాన్ని గాంధీజీకి ఇచ్చారు. ఛైర్మన్ ఏ.వి. సుబ్బారావు మునిసిపల్ కౌన్సిలర్లనందరినీ గాంధీజీకి పరిచయం చేశారు.



శ్రీకాకుళంలో గాంధీజీ బస చేసిన ఎమ్మాడవారి ఇళ్లు

## తొలి రోజు శ్రీకాకుళంలో బస :

1927లో మహాత్మ గాంధీ పర్యటనతో జిల్లాలో ఉద్యమ రూపమే మారిపోయింది. జిల్లాలో బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం సామాన్యుల్ని వీధుల్లోకి తీసుకొచ్చింది. స్వాతంత్ర్య పోరాటం కీలక దశకు చేరుకున్న సమయంలో పోరాటం తీరుతెన్నులు తెలుసుకునేందుకు 1927 డిసెంబర్ 2వ తేది నుండి మూడు రోజులు పాటు శ్రీకాకుళం, మెళియపుట్టి, సారవకోట, పూండి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాలలో పర్యటించారు. శ్రీకాకుళంలోని ప్రస్తుతం నాగావళి హోటల్ ఉన్న స్థలంలో గాంధీ గారిని పౌరసన్మానం చేశారు. ఆ సమయంలో పొందూరు ఖద్దరుపై సన్మాన పత్రం రాయించారు. ఇక్కడ గాంధీ... ఉద్యమ సహాచరులతో చర్చించడం, పోరాటంలో పాల్గొంటున్న నాయకులు, యువకులు గురించి ఆరా తీయడం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ఖాదీ పరిశ్రమ అభివృద్ధి తీరు తెన్నులను కూడా అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నేసిన ఖద్దరు పరిశీలించి నేత కార్మికులను ప్రశంసించారు. అదే రోజు స్థానిక పురపాలక సంఘం మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. తొలి రోజు పాలకొండ రోడ్డులోని ఎంబాడ హనుమంతురావు ఇంటిలో బస చేశారు.

మహాత్ముడి జిల్లా పర్యటన కొరకు హిరమండలంకు చెందిన అంధవరం వెంకటరెడ్డి తన కారును ఇచ్చారు. బాపూజీ ప్రయణించిన ఆ కారును శ్రీకాకుళంకు చెందిన మెకానిక్ ఆక్రం నడిపారు. ఆ పర్యటనలోనే వెంకటరెడ్డి భార్య వెంకటరమణమ్మ తన మెడలోని ఐదు తూలాల బంగారు గొలుసును విరాళంగా గాంధీజీకి అందించారు. గాంధీ కారులో ప్రయణించేందుకు వీలుగా వంశధార నదిపై ప్రస్తుతం మడపాం వంతెన వద్ద కాజ్‌వేను ఏర్పాటు చేశారు. దీనికి సహకరించారన్న నెపంతో బ్రిటీష్ ప్రభుత్వంలో పనిచేస్తున్న ఇంజనీర్ హరిశ్చంద్రపాడిని ఉద్యోగం నుంచి తొలగించారు. మడపాం మీదగా



1927లో శ్రీకాకుళం మున్సిపల్ మైదానంలో బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మహాత్మ గాంధీ

సారవకోట వెళ్తూ తిలారు రైల్వే క్రాసింగ్ వద్ద గుమిగూడిన ప్రజలనుద్దేశించి గాంధీజీ మాట్లాడారు.

## సారవకోటలో విడిది :



సారవకోటకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బోయిన అప్పలస్వామి ఈ ప్రాంత గిరిజనుల కోసం పర్లాఖిముండి భూస్వాములకు వ్యతిరేఖంగా పోరాడారు. గిరిజనులకు న్యాయం జరగాలని స్మారక భవనం ఆవరణలో దీక్ష చేశారు. జిల్లా పర్యటనలో ఆ విషయం తెలుసుకున్న గాంధీజీ 1927 డిసెంబర్ 3 వ తేదిన సారవకోట విచ్చేయగా బోయిన అప్పలస్వామి గాంధీజీకి ఆతిథ్యం ఇచ్చారు. ఆ నేపథ్యంలో మహాత్ముడు అప్పలస్వామితో స్థానిక ఉద్యమాలపై చర్చించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనాలని కోరారు. ఆ రోజు సారవకోట మెయిన్ రోడ్డులోని రహదారిబంగ్లాలో రాత్రి బస చేశారు. అప్పట్లో గాంధీజీకి బొప్పాయి, అరటిపండ్లు, ఖర్జూరం, మేకపాలు అల్పాహారంగా అందించారు. ఈ బంగ్లాను కొన్నేళ్ళు వసతి గృహంగా నిర్వహించారు.



## ఉప్పురైతులతో పూండిలో భేటీ

మోళియాపుట్టి నుండి బయలుదేరిన గాంధీజీ , బెండి గేటు మీదుగా నేటి వజ్రపుకొత్తూరు మండలంలోని పూండి రైల్వే స్టేషన్‌లో గాంధీజీ దిగి సమీపంలోని వరదాచారి భవంతిలో విడిది చేశారు. జిల్లాలోని నౌపడ, పూండి, గల్లీ తదితర ప్రాంతాల్లో ఉప్పు పండించే భూములు ఉండడం.. అవి జమీందార్లు, ఇనాందార్ల వద్ద ఉండడంతో వారంతా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఆ సమయంలో పూండిలో వరదా కామేశ్వరరావు, వరదా అప్పారావు నాయుడు గాంధీజీని వారి ఇంటికి ఆహ్వానించారు. దీంతో గాంధీజీ వారి ఇంటికి వెళ్ళి విరాళాలు స్వీకరించారు. గాంధీజీ సూచన మేరకు, తనకు బ్రిటీష్ పాలకులు ఇచ్చిన బిరుదులను తిరస్కరించారు. ఈ క్రమంలో జిల్లాలో ఉప్పు పండించే ప్రధాన కేంద్రంగా ఉన్న నౌపడ ప్రాంత రైతులతో సమావేశమయ్యారు.



## నరసన్నపేటలో గాంధీజీ కోసం గెస్ట్‌హౌస్ నిర్మాణం

మహాత్మాగాంధీ వంశధార నది దాటుతూ సారవకోటకు వెళ్లేటపుడు విశ్రాంతి తీసుకుంటారని భావించి నరసన్నపేట సమీపంలో తిలారు సంతకు వెళ్లే మార్గంలో.... స్వాతంత్ర్య సమరయోధుడు పాట్నూరు స్వామిబాబు ప్రత్యేకంగా విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. అయితే గాంధీజీ విశ్రాంతి తీసుకోనప్పటికీ నేటికీ గాంధీ గెస్ట్‌హౌస్‌గా పిలవబడుతున్నది.

## మెళియాపుట్టిలో ఖాదీషాపు ప్రారంభం :



1927 డిసెంబర్ 3వ తేదిన మెళియాపుట్టి గ్రామాన్ని సందర్శించారు. దుక్క రాజన్న రెడ్డి, అంకణాల లక్ష్మీనారాయణ, లుకలాపు లక్ష్మణదాసు రాట్నంతో నూలు వడుకుతూ స్వాగతం పలికారు. గాంధీజీతో ఖాదీ షాపును ప్రారంభించారు. దీనికి గాంధీ మండపంగా నామకరణం చేశారు. ప్రస్తుతం ఖాళీ స్థలంగా దర్శనమిస్తుంది. అక్కడ ఓ మర్రిచెట్టు కింద కూర్చుని ప్రజలను ఉద్దేశించి గాంధీ ప్రసంగించారు. మహాత్ముడికి తనవంతు సాయంగా గ్రామస్థులంతా తలో కొంత వేసుకొని వెయ్యి రూపాయిలు వరకూ విరాళంగా ఇచ్చారు. నాటి మర్రిచెట్టు కూలి ఆ ప్రదేశంలో ఇప్పుడు ఆలయం ఉంది.

## ఇచ్చాపురంలో సభ

జిల్లా పర్యటనలో భాగంగా పూండి నుంచి పలాస రైల్వేస్టేషన్‌కు వెళ్లి అక్కడ నుంచి సోంపేట మీదుగా ఇచ్చాపురం చేరారు గాంధీజీ.. అప్పటి ప్రముఖ నేత పుల్లెల శ్యామసుందరరావు నేతృత్వంలో భారీ బహిరంగ సభ నిర్వహించగా గాంధీజీ ఆ సభలో ప్రసంగించారు. అనంతరం బరంపురం బయిలదేరి వెళ్లారు.

## గాంధీ వారసులు సిక్కోలు సందర్శన

గాంధీతో పాటు వారి వారసులకు కూడా సిక్కోలు నేలతో అనుబంధం ఉంది. 1921 మార్చిలో బెజవాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సభలకు గాంధీజీ వచ్చారు. అప్పటి కాంగ్రెస్ నేత కొండా వెంకటప్పయ్య, గాంధీజీని పొందూరు ఖాదీ వస్త్రంను బహూకరించారు. దీంతో ఆశ్చర్యపోయిన గాంధీజీ వీటిని పరిశీలన కోసం తన తనయుడు దేవదాస్ గాంధీని సిక్కోలు పంపించారు. దీంతో దేవదాస్ సిక్కోలు వచ్చి పొందూరుతో పాటు బొంతలకోడూరు, అంపోలు గ్రామాలను సందర్శించి ఇక్కడ ఖాదీ నాణ్యత, నైపుణ్యత, విశిష్టత గురించి గాంధీజీకు నివేదిక అందజేశారు. ఈ విషయాన్ని గాంధీజీ తన 'యంగ్ ఇండియా' పత్రికల్లో కూడా ప్రస్తావించారు. దీంతో ఇక్కడి ఖాదీ పరిశ్రమకు విశేష ప్రచారం లభించింది. స్వాతంత్ర్య అనంతరం గాంధీజీ మనవరాలు తారా భట్టాచార్య గాంధీ కూడా సిక్కోలను పర్యటించారు. 1993 ఏప్రిల్ 27, 28, 29 తేదీల్లో పొందూరు, జి.సిగడాం, చంద్రయ్యపేట, ఎందువ, మండవకురిటి గ్రామాల్లో పర్యటించి ఖాదీ పరిశ్రమ ఖ్యాతిని పెంచారు. అదేవిధంగా 1997 డిసెంబరు డిసెంబరు 9వ తేదీన పొందూరు ఖాదీ సంస్థ కార్యలయానికి వచ్చారు. ఈ కార్యాలయ ఆవరణలో బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇలా గాంధీ వారసుల పర్యటనలతో కూడా సిక్కోలు నేల పలుమార్లు పులకించింది.






# Temple For Mahatma

Social activists have built a temple for Mahatma Gandhi and freedom fighters' Smrithi Vanam at the Municipal Park in santhinagar at Srikakulam to inculcate patriotism among the youth by remembering the sacrifices of freedom fighters. Statues of freedom fighters and social activists were erected in the park with the help of donors. Mahatma Gandhi statue was unveiled along with Smritivanam in 2021. At initially, they have approached the then district collector J Nivas. After getting permission from the collector, they started the development works in 2021. They started a fundraising campaign in the name of Gandhi Smaraka Nidhi and Gandhimarg India Foundation to construct a temple for Mahatma Gandhi.

Subsequently, they have constructed the temple for the Father of the Nation by spending around `20 lakh with the help of donors. After coming to know about the Gandhi temple, a few donors came forward to erect the freedom fighters statues in the park. As many as 30 donors came forward to erect statues. Srikakulam Muncipal Corporation also released the funds for maintain the park beatification.

## గాంధేయం - అంకురార్పణ

గాంధేయం- భారతీయ జీవనవేదం... ఈ నినాదం ప్రతి ఒక్క మనసు తాకేలా భావితరాలు బాపూజీలో ఉన్న గొప్ప లక్షణాలు తమ జీవితాలకు అన్వయించుకునేలా అంకితభావంతో కొద్దిమంది బృందంగా ఏర్పాటు చేస్తున్న ప్రయత్నం మంచి ఫలితాలు శ్రీకాకుళం జిల్లాలో ఇస్తున్నాయి. గాంధీ స్మారకనిది జిల్లా కన్వీనర్ మేడూరి ప్రసాద్ రావు నేతృత్వంలో గాంధీజీ ఆశయాన్ని భావితరాలకు ప్రచారం చేయడం, సిద్ధాంతాలు అందరికీ బోధిస్తూ మహాత్ముని ఆలోచనను కార్యాచరణలో చూపించంచేలా స్ఫూర్తివంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహాత్ముడికి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ప్రత్యేకమైన అనుబంధాన్ని ఇక్కడ గాంధీ స్మారక నిధి జిల్లా శాఖ గుర్తుచేస్తూ బాపూజీ విగ్రహాలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలులో ఏర్పాటు చేసి రికార్డు నెలకొల్పారు. గాంధీజీ జీవిత చరిత్ర వేలాది మంది విద్యార్థులకు తెలిసేలా అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. ఎచ్చెర్ల అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో గాంధీ స్మారకనిది రాష్ట్ర పెద్దలతో పాటు యూనివర్సిటీ మేధావులు సంయుక్తంగా పీజీ డిప్లమా ఇన్ గాంధేయన్ స్టడీస్ ప్రత్యేక కోర్సును ప్రవేశపెట్టారు. భావితరాల ఉన్నతికి నైతిక సైర్యాన్ని పెంపొందించుకుంటూ మహాత్ముడు కలలుగన్న నిజమైన స్వరాజ్య స్థాపనకు శ్రీకాకుళం జిల్లాలో బలమైన ప్రచారం జరుగుతోంది.

- **M.Prasadarao,** Member, AP State committee, Gandhi smaraka Nidhi.

## గాంధీ గుడి.... స్వాతంత్ర్య బడి...!

- **సమరయోధులు, సంఘ సంస్కర్తల నిలయం,**
- **సగర్వంగా 105 అడుగుల ఎత్తులో మువ్వెన్నల జెండా**
- **భావితరాలకు స్ఫూర్తినిచ్చే పవిత్ర ప్రదేశం**

శ్రీకాకుళం. కరెన్సీ నోటు మీద.. నడి రోడ్డు మీద మనం చూసే బొమ్మ కాదు గాంధీజీ..! భరతమాత తలరాతను మార్చిన విధాత గాంధీజీ.. అందుకే ప్రపంచం యావత్తూ స్వాతంత్ర్య ఫలాలు పొందేందుకు, వర్ణ వివక్షత నుంచి విముక్తి సాధించేందుకు పోరాడిన యోధులందరూ బాపూ బాటనే ఎంచుకున్నారు. ఆలోచన, ఆచరణ, కార్యాచరణ ఏకం చేసి నమ్మిన సిద్ధాంతం కోసం.. లక్ష్య సాధన కోసం తన జీవితాన్నే ప్రయోగశాలగా మార్చుకున్న గాంధీజి నేటికి మహాత్ముడిగా కీర్తించబడుతున్నారు. అందుకేనేమో శ్రీకాకుళం నగరంలో ఆ మహనీయునికి ఒక గుడిని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాకుళం నగరంలోని శాంతినగర్ కాలనీలో గాంధీ స్మారక నిధి బృందం పర్యవేక్షణలో గాంధీ గుడి, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తలంతో స్మృతివనం రూపుదిద్దుకుంది. 2021 జనవరి 30వ తేదీన గాంధీ గుడిని ప్రారంభించారు. అదే ప్రాంగణంలో స్వాతంత్ర్య పోరాటంలో త్యాగాలు చేసిన సమరయోధులతో పాటు ప్రపంచాన్ని ప్రభావితం చేసిన సంఘ సంస్కర్తల ప్రతిరూపాలను ప్రతిష్టించారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో అడుగు పెడితే ఒక వైపు గాంధీ గుడి.. ధ్యాన ముద్రలో ఉన్న మహాత్ముడు గర్భగుడిలో దర్శన మిస్తారు. గుడి పైభాగంలో భరతమాతతో పాటు 15 అడుగుల గాంధీజి ప్రతి రూపం దర్శనమిస్తుంది. గుడి మూల స్తంభాలపై హిందు, ముస్లిం, క్రిస్టియన్ మత చిహ్నాలు గోచరిస్తాయి. అలాగే గుడి నలువైపులా గాంధీజీ జీవితంలో జరిగిన ముఖ్య సంఘటనల చిత్రాలు స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని కలిగిస్తాయి. ఎంతో అరుదైన, పవిత్రమైన, చారిత్రకమైన ఈ ప్రదేశంగా నేడు ఇది గుర్తింపు పొందింది.

- **MVSS Sastry,** convenor, Gandhi Smaraka Nidhi, Srikakulam.

## 'గాంధీయన్ సోషల్‌వర్క్'లో పీజీ డిప్లొమో

గాంధీజీ ఈ జాతికి చేసిన సేవలు, స్వాతంత్ర్య సాధన కోసం నడిచిన మార్గాలు తదితర అంశాలుపై అవగాహన కల్పించేందుకుగాను డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం ఒక ఏడాది వ్యవధిగల పీజీ డిప్లొమో ఇన్ గాంధీయాన్ సోషల్‌వర్క్ కోర్సు ఆఫర్ చేస్తుంది. దీనికిగాను ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ కోర్సులో చేరేందుకు ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులు. దరఖాస్తులను యూనివర్శిటీ వెబ్‌సైట్ www.drbrau.edu.in నుంచి పొందవచ్చు. కోర్సులో చేరదలచినవారు రూ.200 అప్లికేషన్ ఫీజుతో పాటు 2,500 ట్యూషన్ ఫీజును 'రిజిస్ట్రార్, డా.బిఆర్ఏయూ' పేరిట తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపాన దరఖాస్తు చేసుకోవాలి. పూర్తిచేసిన దరఖాస్తులను అక్టోబర్ 5వ తేదీలోగా రూ.500 అపరాధరుసుంతో అక్టోబర్ 15 తేదీలోగా వర్శిటీలోని సోషల్‌వర్క్ విభాగంలో అందజేయాల్సి ఉంటుంది.

ఈ కోర్సు పూర్తిచేసినవారు పలు ఎన్జీఓ, మీడియా సంస్థలతో పాటు గ్రామీణాభివృద్ధి శాఖ, ఆరోగ్య సంబంధిత ప్రాజెక్టులు, కౌన్సెలింగ్ సెంటర్లు, సామాజిక అధ్యయన కేంద్రాలలో ఉపాధి పొందేందుకు అర్హులు. బోధన, సామాజిక, న్యాయ రంగాల్లో పనిచేస్తున్నవారికి అదనపు విజ్ఞానార్జనకు ఈ కోర్సు దోహదపడుతుంది.

# GANDHI: A SYMBOL FOR NON-VIOLENCE

**(Continued from 1st page)**

**Martin L King Jr inspiration to GandhianNon-violence.**

Martin Luther King Jr. viewed that ''Gandhi was probably the first person in the history to lift the love ethic of Jesus Christ above mere interaction between individuals to a powerful and effective social force on large scale. It was in this Gandhian emphasis on love and non- violence that I [Martin] discovered the method for social reform that had been seeking for so many months

"I came to feel that this was the only morally and practically sound method open to oppressed people in their struggle for freedom. This principle of Non-violence became the guiding light of our movement". If not for Gandhi, M L King Jr. may not have discovered the power of non-violence in social struggle.

In that event the United States might be different country today and it might be a very different world as well. If not for King Jr., humanity might not discovered the universality of non-violent resistance. For Martin showed that Mahatma Gandhi's teachings could be applied with great success in a western cultural context.

**My own rationale**

I feel today, that the emergent need of the hour is, we all need to take a pledge not to harm any person either in our thought, or word, and deed. If we practice this each moment,[ even though it is little difficult to practice]we are very much the practitioners of non-violence and attain peace at personal, family, social and international level.

**Non-violence is a Nature's Law....**

Yes! This is the nature's law, and the Divine law and this is essentially the human law; Love does no harm to the other person. If we have love we respect the human dignity- whatever may be the color, creed, and class. If we posses love by nature or cultivate it thoroughly, we do not harm people.

**Love/ Non-violence is the fulfillment of Human Law**

Therefore, love is the fulfillment of human law. When it is imbibed we are absolutely the representatives of non-violence. Shall we take a pledge today to celebrate Gandhiji's birthday?

**The Pledge**

'I wish to be a non-violent person for not to harm any other person with my words or deeds but try to show my love to everybody and pass on this message wherever I go'

**Jai Bharat!**

**Prof. KALANGI REMI RAJANI**
**Vice-Chancellor,**
**Dr. B. R. Ambedkar University,**
**Srikakulam**



# Mahatma a Great Soul

Mahatma Gandhi could have been a healthy attorney. He could have had a life of relative ease and prosperity. However he was a man devoted to his country and to her freedom. Through his tireless efforts and his simple piety, he led India to independence. However, in spite of national and international acclaim, he never lost his humility, his dedication and his spirit of sacrifice. Rather the flames of his true Yagna to Bharat Mata seemed to grow until he himself was the poorna ahuti, or final offering.

However, his life was not only a sacrifice for Mother India. It was also a Yagna of morality, of dharma, of ethics and of truth. Gandhi was devoted to proving that peace could only come through peace. He sacrificed his status as a fighter. Yet the truth prevails and he is remembered as one of the greatest leaders - both political and spiritual - that the world had ever known.

Gandhi would not have wanted to be remembered only in History books and only as the politician who led India to independence . He would want his message to live on; he would want his Yagna to continue burning, to continue bringing light and warmth to all the world. In fact, when someone once asked him for a message, he replied, "My life is my message".

So as we remember this Mahatma this, "great soul" let us take his message to heart. Let us live our lives as a sacrifice to world peace, as a sacrifice to our principles and as a sacrifice to God, then and only then, will our lives truly make a difference.

**Prof. P.Sujatha,**
Registrar, Dr. BRAU.

Printed and Published by Prof. P.Sujatha, Registrar, Dr.BRAU-SKL.
Editorial Members: 1. Dr. U.Kavya Jyotsna, O.S.D. 2. Dr. G.L.V. Prasada Rao, Co-ordinator, Media Relations, Dr.BRAU-SKL.